కాలక్రమములో మనయొక్క ప్రయాణం మొదలు ఎప్పటి నుంచి మొదలయ్యెను? ప్రస్తుతం 2020 సం‖గడుస్తున్నవి కాని ఆ కాలక్రమములో మనమెక్కడ ఉన్నాము?

మనమందరము కాలక్రమ నిర్మాణములలోనే స్థూలతొడుగులుగా నిర్మతమవుతు వచ్చాము. ఆ తరువాత కాలక్రమదారులలో ఒక స్థూలతొడుగులోని జీవప్రమాణికములు ఇంకొక స్థూలతొడుగులోని జీవప్రమాణికములు జీవించడం మొదలైనది. ఏలననగా అవి మొదలు స్థూలతొడుగులుయే అందున స్త్రీ నాడీమండల లింకులను బట్టి స్త్రీతొడుగుగా, గిట్టి మరళ పుట్టుటలో పురుష నాడీమండల లింకులను బట్టి పురుషతొడుగుగా ఉత్పన్నమగును. ఆ తదుపరి అన్ని కాలక్రమదారులు ఒక స్థూలతొడుగు అనుసారికములో ఉండుట ద్వారా చుట్టు కాలసమయస్థితితో కూడుకోబడిన ఆరను విడుదల చేయడం జరిగెను. ఇంకను మనస్సు పుట్టుకకు కారణమైన ప్రాకృతికమండలము నుంచి మనస్సు అనే పదనడక పరనడుమున ప్రకృతి యొక్క అణువును విడుదల చేయడం జరిగెను. అలా మొదలు పుట్టిగిట్టుటలో ఆ కాలక్రమదారులలో స్త్రీ పురుష తొడుగుల అలవరికలలో స్త్రీపురుష జీవప్రమాణికములు నాల్గు వయస్సు ప్రమాణికమున పాత్రపోషణలకు తగ్గట్టుగా జీవించడం జరిగెను. కావున అవియే అనుభవమైన దారులుగా చివరకు మనస్సుదారులుగా అలబడెను. ఆ మనస్సులో స్త్రీ అల్లికలతో కూడుకోబడిన వివరణలు, పురుష అల్లికలతో కూడుకోబడిన దారులను నిల్వరింపచేయుటలో అవియే మనస్సుదారులుగా ఆ దారులలో తమ అనుభవములో తాము జీవించబడుట యందు ఆ అనుభవములో కొంచెంకొంచెంగా స్థిరస్థితి అలబడుతు పోవుటలో రెండిటి అనుభవాల పరనడుమున మనస్సులో మనిషిగానే తయారు అయ్యెదము. కాని స్థిరస్థితి అయిన అనుభవము దారులలో అలబడక పోవుటలో అవి ప్రస్తుతము మన మనస్సుదారులు అయిన, అవి మొదలు కాలక్రమదారులు అవుటతో అవి ఒకటవ కాలక్రమదారులు ఆ తరువాతనే రెండవ కాలక్రమదారులు. అలా ఒక కాలక్రమదారులు తరువాత ఒక కాలక్రమదారులుగా ఎలా వుండునో ఆ దారులే మన అనుభవమైన దారులుగా చివరకు మనస్సుదారులుగా అలబడుటలో ఒక కాలక్రమదారులు తరువాత ఒక కాలక్రమదారులు అన్నటులగానే మనస్సులో అనగా మనస్సుపొరలో కూడ అలాగే నిల్వరింపచేస్తు రావడము జరుగును. కాబట్టి కాలక్రమదారులలో సరియైన అనుభవము వెలుబడక పోవుటలో కాలసమయము తీరుటలో చచ్చి

మరళ పుట్టటలో ఆ కాలక్రమదారులలోనే తిరిగి మనయొక్క ప్రయాణం సాగును. కావున అప్పటి నుంచి గడిచిన కాలములలోనే మనయొక్క ప్రయాణం సాగనున్నది. కావున కాలము కదిలి సమయము ముందుకు సాగి దారి కదులుటలో అక్కడి నుంచి శ్వాస అంది ఆ శ్వాస మనయొక్క ముక్కుకొన నుంచి ప్రథమశ్వాసానాళము, శ్వాసానాళ నిర్వహణ నుంచి నాభి మధ్యమములోనికి చేరుకొని నాభిపొరల నడుమున తిరుగుతు ప్రథమనాడిలో అదే వివరణతో కూడుకోబడిన కణకదలిక సారాంశయుతతీగ అల్లికలోని వివరణకు తగ్గట్టుగా జీవస్థితి ప్రమాణికములను కదిలించడం జరుగును. కాబట్టి అవి జీవిత కాలక్రమదారులుగా లోక అంతర్వాణి వెలువరించెను. కాబట్టి ఆ కాలక్రమదారులే మనయొక్క అనుభవపూర్వక మనస్సుదారులుగా అలబడుటలో ఆ దారులలో సరియైన అనుభవపూర్వక నడకయే వున్నట్లైతే కాలసమయస్థితితో కూడుకోబడిన ఆర మన మనస్సుపొర చుట్టుతే వున్నది. కావున కాలసమయస్థితి ప్రకారంగా మనస్సుదారులు కదులుటలో ఆ దారి అలవరిక మొదడులో ఆలోచన నిర్వహణలో కదిలి ఆ ఆలోచనలో అదే వివరణతో కూడుకోబడిన కణకదలిక సారాంశయుతతీగ అల్లికలోని వివరణకు తగ్గట్టుగా జీవప్రమాణికములు కదిలి బాహ్యానికి ప్రదర్శనపూర్వకంగా కానవచ్చును. ఇంకను ఆ దారులలో పూర్తి స్థిరస్థితి అనుభవము వెలుబడుతు పోయినట్లైతే మనస్సులో మనిషిగా తయారు అగుటలో ఒక కాలక్రమదారులు తరువాత ఒక కాలక్రమ దారులలో మనయొక్క ప్రయాణం పూర్తి అవుతున్నట్లే. కాని ఆ మనస్సులోని దారులలో అనుభవస్థిరస్థితి పూర్తిగా అలబడకమునుపే అర్థం అయ్యి కాక అటుఇటుగా ఎప్పుడైతే మలుచుకున్నామో మనస్సుపొరయే మనస్థత్వపొరగా మారి ఆ మనస్థత్వపొరలో చిక్కికపోయి ప్రయాణం ముందుకు సాగక ఆగిపోయి ఆ మనస్థత్వ పరనడుమున మానసికము అన్నది మొదలై ఆ మానసికము అన్నది శారీరకముపై ప్రభావములు చూపుతుంటేనే జీవస్థితి ప్రమాణికములు నిలద్రొక్కు కోలేక చావడం మరళ పుట్టటలో ఆ గడిచిన కాలములలోనే ప్రయాణము చేస్తున్నాము. ప్రతిఒక్కరికి చచ్చి పుట్టటలో నాల్గు వయస్సుల అనుభవనడక వాళ్ళ మనస్సుదారుల్లో అలబడిన ఆ దారులను అటుఇటుగా మలుచుకొనుటలో అవి మనస్థత్వదారులుగా మారుటలో ఆ నాల్గు వయస్సు అనుభవములో ఎక్కడ చిక్కుకున్నామో తెలియరాలేదు. చచ్చి పుట్టి అదేరక మనస్థత్వంలోనే ఉన్నాము.

అందుకనే ప్రతిఒక్కరిలో నాల్గు వయస్సుల అనుభవము వున్నట్లే వుంది కాని వయస్సుకు తగ్గట్టుగా నడక లేదు. కాబట్టి చచ్చిపుట్టి బాల్యం నుంచే మనయొక్క ప్రయాణం బాహ్యానికి కానవస్తున్నా పిల్లలకు కూడ నాల్గు వయస్సు అనుభవనిర్వహణ వున్నది. కాబట్టి వాళ్ళు బాల్యానికి తగ్గట్టుగా కాకుండా అనుభవజ్ఞులుగా వ్యవహరిస్తుంటే చూస్తున్నాము. కాని వాళ్ళు ఎంతటి అనుభవజ్ఞులో వాళ్ళ మనస్సు లోతులని గుర్తు ఎరిగితే తప్ప తెలియదు. కావున ఎవరికి వారికి మనస్సులోతు అన్నది ఎంతవరకు ఏర్పడినదో ఆ మనస్సు లోతుల్లో ఏరకమైన మనస్థత్వంలో చిక్కుకున్నామో దానిని బట్టి చచ్చిపుట్టి మరళ అనగా గతస్థితిలో వృద్ధులుగా తొలిగిపోయివుంటే వృద్ధులుగానే పుడుతున్నాము. ఇలా పుట్టుకనే ఏ వయస్సు నడకతో వస్తున్నారో లేక ఏ వయస్సు అనుభవపూర్వక నడకలేక మనస్థత్వ నడకతోనే వస్తున్నారో తెలియకపోవడము. కాబట్టి మనమందరం అన్ని కాలాలు ఏకకాలంలో కదులు సమయస్థితి యందు నుంచి ఈ భూపైన మొట్టమొదటిగా అడుగు వేసాము నాల్గు వయస్సు ప్రమాణికమున జీవితకాలాలు పూర్తి అగును. వయస్సు తగ్గట్టుగా అనుభవము వెలుబడకపోగా గడిచిన ఆ కాలాలలోనే ప్రయాణము చేస్తూనే వున్నాము. కాబట్టి సమయమన్నది గడియతో మొదలై ఒక్కొక్క కాలక్రమదారుల అలవరిక పరనడుమున సెకన్లు, నిమిషాలు, 60నిమిషాలు, ఒక గంట, 24 గంటలు, ఒక రోజు, అలా 7 రోజులు ఒక వారం, నాల్గు వారాలు ఒక నెల, 12 నెలలు కలిసి ఒక సం|| అలా సం||రాలు గడుస్తూ 2020 సం||రాలలోనికి వచ్చాము. ఇంకను చచ్చిపుట్టి ఆ గడిచిన కాలక్రమదారులలోనే ఎక్కడవున్నామో తెలియరాలేదు.